

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా








సంపుటి - 06 | సంచిక 358 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 24, నవంబర్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# సమాచార హక్కులకు.. సంకెళ్లు !





సమాచార హక్కులకు సంకెళ్లు

అధికారుల సమాచారం వ్యక్తిగతం ఎలా అవుతుంది

ప్రభుత్వ వ్యవస్థలను కాపాడుతుందే ఆర్టీఐ చట్టం

ఆర్టీఐ చట్టం రూపకర్త (దివంగత) సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు

ప్రభుత్వ అధికారులే సమాచార హక్కు చట్టాన్ని శాసిస్తున్నారు

ఆర్టీఐ చట్ట అధికారులు సమాచార హక్కులను కాపాడుతున్నారు

సమాచారాన్ని అడగడం సామాన్యుని హక్కు

సామాన్యుల బలమే సమాచార హక్కు చట్టం

సమాచార హక్కు చట్టంలో అందరూ సమానులే

ప్రభుత్వ వ్యవస్థలు జాగ్రత్తగా పని చేయడానికి ఆర్టీఐ చట్టం ఆయుధంలా పనిచేస్తుంది

ప్రజలకు నష్టం చేకూర్చే అధికారుల భరతం పడుతుంది

ప్రభుత్వ వ్యవస్థలను కాపాడుకుంటేనే ప్రభుత్వాలకు విలువ : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




2

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) సామాన్య ప్రజల ఆయుధమే కాదు, అవినీతి-అక్రమాలకు అడ్డుకట్ట వేసే శక్తివంతమైన సాధనమని డాక్టర్ బరిగెల శివ తెలిపారు. అధికారులు తమ వ్యక్తిగత సమాచారం అంటూ ప్రజా ఆధారాలను దాచిపెడుతూ ఆర్టీఐకి సంకెళ్లు వేస్తున్నారని ఆరోపించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రూపొందించిన ఈ చట్టాన్ని బలహీనపరచే ప్రయత్నాలు ఆపాలని, గ్రామ గ్రామానా అవగాహన కల్పించి ప్రజల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

- జై భీమ్ న్యూస్ డెస్క్, హైదరాబాద్

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు


హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య

తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన

2






## ఐబొమ్మ రవిని వారం రోజుల్లో బెయిల్‌పై తీసుకొస్తా

వైజాగ్ న్యాయవాది సలీం

ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్టయిన ఇమంది రవి

కేసు వాదించేందుకు రంగంలోకి దిగిన వైజాగ్ సీనియర్ న్యాయవాది

సికింద్రాబాద్‌లో సలీంతో భేటీ అయిన జాతీయ మానవ హక్కుల కమిటీ



## హైదరాబాద్ మెట్రోలో కొత్త చిక్కు.. 2 గంటలు దాటితే ఫైన్!

2

మెట్రో స్టేషన్‌లో 120 నిమిషాల సమయ నిబంధన

సమయం దాటితే ప్రయాణికులపై అదనపు ఛార్జీల భారం

నిబంధనపై అవగాహన లేక ఇబ్బంది పడుతున్న జనం

రైళ్ల ఆలస్యమే సమస్యకు కారణమంటున్న ప్రయాణికులు

సమయ పరిమితిని పెంచాలని అధికారులకు విజ్ఞప్తి

## అభిమాని చూపిన ప్రేమే నా అసలైన బలం



డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

మనిషిని మహానుభావుడిని చేసేది పదవులు కాదు, మనుషుల ప్రేమ అని జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అన్నారు. తమ వీరాభిమాని జన్ను రాజేష్-భార్గవి దంపతులు తమ చిన్నారైన కుమార్తె 21వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించి గౌరవించడం తనను ఎంతో హృదయానికి హత్తుకున్న సంఘటనగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడిన డాక్టర్ బరిగెల శివ ఇలా అన్నారు. "నిజమైన ప్రేమ మన ప్రయాణానికి దిశ చూపుతుంది. మనం సరైన మార్గంలో నడుస్తున్నప్పుడు, మన పక్కన నిలిచే మనుషులు, వారి విశ్వాసం ఇవన్నీ మనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తాయి." ఆ చిన్నారి నవ్వులో భవిష్యత్తు కనిపించిందని, జన్ను రాజేష్ అభిమానంలో తమపై ఉన్న నమ్మకం స్పష్టమైందని ఆయన పేర్కొన్నారు. "నా వెంట నడిచే ప్రతి అభిమాని శక్తి కాదు ఒక బాధ్యత. వారి ప్రేమే నా పోరాటానికి బలం, నన్ను ముందుకు నడిపించే శక్తి" అని శివ భావోద్వేగంతో తెలిపారు. జన్ను రాజేష్ కుటుంబానికి, ప్రత్యేకంగా ఆ పసిబిడ్డకు తన హృదయపూర్వక ఆశీర్వాదాలు తెలియజేశారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులతో పాటు జై భీమ్ టీవీ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

**సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి**
**పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు**
**హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**
**పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య**
**తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన**






శ్రీసత్యాసాయి జిల్లా (పుట్టపర్తి, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్) :

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శతజయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేన రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

## హైదరాబాద్ మెట్రోలో కొత్త చిక్కు.. 2 గంటలు దాటితే ఫైన్!

**మెట్రో స్టేషన్‌లో 120 నిమిషాల సమయ నిబంధన**
**సమయం దాటితే ప్రయాణికులపై అదనపు ఛార్జీల భారం**
**నిబంధనపై అవగాహన లేక ఇబ్బంది పడుతున్న జనం**
**రైళ్ల ఆలస్యమే సమస్యకు కారణమంటున్న ప్రయాణికులు**
**సమయ పరిమితిని పెంచాలని అధికారులకు విజ్ఞప్తి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులు కొత్త చిక్కును ఎదుర్కొంటున్నారు. తమ ప్రమేయం లేకుండానే అదనపు ఛార్జీల రూపంలో జరిమానాలు కట్టాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. మెట్రో స్టేషన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి బయటకు వెళ్లే వరకు ప్రయాణికులకు 120 నిమిషాల (రెండు గంటలు) సమయ పరిమితి ఉండగా, ఈ నిబంధనపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. వివరాల్లోకి వెళితే... మెట్రో ప్రయాణికులు టికెట్ కొన్న 30 నిమిషాల్లోపు స్టేషన్‌లోకి ప్రవేశించి, ప్రయాణం ముగించుకుని 120 నిమిషాల్లోపు బయటకు రావాల్సి ఉంటుంది. ఈ సమయం దాటితే అదనపు ఛార్జీ విధిస్తారు. ఇటీవల ఓ వ్యక్తి రాయదుర్గంలో మెట్రో ఎక్కి, పరేడ్‌గ్రౌండ్‌లో దిగి, అక్కడి నుంచి జేబీఎస్‌కు నడిచి వెళ్లి మరో రైలు ఎక్కి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో దిగారు. అతని ప్రయాణ సమయం గంటన్నర మాత్రమే అయినా, వ్యవస్థలో మొత్తం గడిపిన సమయం రెండు గంటలు దాటడంతో అతనికి రూ.15 అదనపు ఛార్జీ పడింది. ముఖ్యంగా కారిడార్-2 (జేబీఎస్-ఎంజీబీఎస్) మార్గంలో రైళ్ల ఫ్రీక్వెన్సీ చాలా తక్కువగా, ప్రతి 12 నిమిషాలకు ఒకటి చొప్పున నడుస్తుండటంతో సమస్య తీవ్రంగా ఉంది. ఒక రైలు మిస్ అయితే మరో రైలు కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లలో రైలు మారడానికి పట్టే సమయం కూడా దీనికి తోడవుతోంది. రైళ్ల ఆలస్యానికి తాము బాధ్యులం కానప్పుడు ఆ భారాన్ని తమపై మోపడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు మెట్రో స్టేషన్లలో ఫుడ్ కోర్టులు, షాపింగ్ దుకాణాలు ఏర్పాటు చేసి, మళ్లీ సమయ పరిమితి విధించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. షాపింగ్ లేదా భోజనం చేస్తే రెండు గంటల సమయం సులభంగా దాటిపోతుందని, కాబట్టి అధికారులు ఈ నిబంధనపై పునరాలోచించి సమయ పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

# సమాచార హక్కులకు సంకెళ్లు




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

సమాచార హక్కు చట్టం సాధారణ ప్రజల జీవితాలను బలపరుస్తుందని డాక్టర్ బరిగెల శివ బలమైన సంకేతాన్ని లేవనెత్తారు. సాధారణ ప్రజల హక్కులకు అనుగుణంగా రూపొందించబడిన సమాచార హక్కు చట్టానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందని తెలిపారు. అణగారిన వర్గాలను బలపరచడం కోసం సమాచార హక్కు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 12 అక్టోబర్ 2005న నిర్మాణం దాల్చిన సమాచార హక్కు చట్టం కేవలం సామాన్యుల హక్కులను కాపాడడం కోసం రూపకల్పన చేయబడడం ఎంతో అద్భుతం అన్నారు. ఆర్టీఐ చట్టాన్ని రూపొందించిన యుగంధర సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విలువలను నిరంతరం కొనసాగిస్తూ ఎంతో గౌరవించుకోవాలన్నారు. నిజాయితీని కాపాడడం కోసం సమాచార హక్కు చట్టం బలంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వాలు, ప్రభుత్వ కార్యాలయాలు జవాబుదారీతనాన్ని ప్రదర్శించడానికి కేవలం సమాచార హక్కు చట్టం ఒక్కటే సన్మార్గంగా భావించాల్సి ఉందన్నారు. సజావుగా ప్రభుత్వ కార్యాలయాలలో పనులు జరగడానికి ఆర్టీఐ చట్టం బలంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో రూపొందించబడుతున్న ప్రతి ఆధారాన్ని జాగ్రత్తగా భద్రపరచడం కోసం, ప్రజా సంక్షేమంలో ఆమోదించబడిన ప్రతి పత్రాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా పొందుకోవడం కోసం గొప్ప అవకాశాలను ఆర్టీఐ చట్టం కల్పించిందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ చట్టంలో అధికారులుగా పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని కాపాడుతున్నారని అభినందించారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టానికి కాల పరిమితులను, చట్ట పరిమితులను కల్పిస్తూ మొదటి దశ, రెండవ దశ, మూడవ అప్పీల్ అంటూ సాధారణ ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని, అలాంటిది ఎవరికీ మంచిది కాదన్నారు. ఏ ఆధారాన్నైనా సులభతరంగా పొందుకునే హక్కును సమాచార హక్కు చట్టం కల్పించిందన్నారు. ముఖ్యంగా కొంతమంది ఉన్నతాధికారులు, కొంతమంది ప్రభుత్వాధికారులు అధికార హోదాలను ఉపయోగించి వ్యవస్థలను తప్పుదోవ పట్టిస్తూ, ప్రభుత్వ వ్యవస్థలోని చట్టాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నప్పుడు ఆర్టీఐ చట్టం వారి ఆగడాలను అరికట్టడానికి ఎంతో బలంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికప్పుడు బలపరచాలని సూచించారు. అత్యధిక సంఖ్యలో సమాచార హక్కు చట్టంపై విస్తృతమైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబడాలని, గ్రామ గ్రామానా, పల్లె పల్లెనా సమాచార హక్కు చట్ట విలువలు బలపరచబడాలన్నారు. సాధారణ ప్రజలు హక్కులు కోల్పోతున్నప్పుడు సమాచార హక్కు చట్టం వారిని కాపాడుతుందని బలంగా విశ్వసించాలన్నారు. ప్రజాక్షేత్రంలోకి వస్తున్న ప్రతి విషయం సమాచార హక్కు చట్టం కింద పొందదగినదేనని గుర్తుచేశారు. తప్పులకు పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులను సమాజ దృష్టిలో దోషులుగా నిలబెట్టే ఆయుధంగా ఆర్టీఐ చట్టం పనిచేస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో సామాన్యుల హక్కులను కాపాడే అధికారులు కొంతమంది ఉన్నందువల్లే వ్యవస్థలు బ్రతికి ఉన్నాయన్నారు. ప్రతి ప్రభుత్వ సంస్థలో ఆర్టీఐ చట్టం నిర్వీర్యం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అధికారులు వృత్తిపరంగా జాగ్రత్తలు పాటించడానికి సమాచార హక్కు చట్టం సంపూర్ణంగా దోహదపడుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ అధికారికి సంబంధించిన వివరాలు వ్యక్తిగతమైనవి కావని, సామాన్యుల హక్కులు శాసించబడుతున్నప్పుడు ప్రభుత్వ అధికారులే సమాచార హక్కు చట్టాన్ని బలపరుస్తూ, సామాన్యుల హక్కులు కాపాడబడేలా వారు కోరుతున్న సమాచారాన్ని తక్షణ కర్తవ్యంగా ఇవ్వాల్సిందేనని తెలిపారు. ప్రభుత్వాలకు సంబంధించిన ఆధారాలనైనా, ప్రభుత్వ వ్యవస్థలకు సంబంధించిన ఆధారాలనైనా ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో పొందుపరిచే బాధ్యతను రాష్ట్ర ఆర్టీఐ కమిషన్ తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా ప్రభుత్వ వ్యవస్థలలో పరిపాలన పరంగా పాలన అధికారులు కొనసాగిస్తున్న ఆర్థిక లావాదేవీలలో ఎక్కువ అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, వాటన్నిటికీ ఆధారాలు లేకుండా చేయడంలో అలాంటి పాలనలో బాధ్యతలు నిర్వహించిన అధికారులు ఆధారాలను మాయం చేస్తున్నారని, దానివల్ల ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమైపోయే అవకాశం ఉందన్నారు. ఆడిట్ లెక్కలు పూర్తవుతున్న ప్రతి ప్రభుత్వ వ్యవస్థకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తూ అధికారులు నిజాయితీని కనబరచాలని, అలాంటిది కేవలం ఆర్టీఐ చట్టం ద్వారా మాత్రమే కట్టడి చేయగలిగే అవకాశం ఉందన్నారు. సాధారణ ప్రజలు, సామాన్య ప్రజలు, ప్రజా సంఘాలు %-% ప్రతి ఒక్కరూ ఆర్టీఐ చట్టాన్ని హక్కుగా భావిస్తూ ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచుకోవాలని సూచించడంతోపాటు, ప్రశ్నించే హక్కును కల్పించే ఆర్టీఐ చట్టంపై అణువణువున అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలకు ఆర్టీఐ చట్టం మీద ఎంత బాధ్యత ఉంటుందో, అంతే బాధ్యత %-% ఆ హక్కులను ఉపయోగించుకొని రక్షణ పొందుకునే అవకాశాలు సాధారణ ప్రజలకు ఉన్నాయని గుర్తుంచుకోవాలన్నారు.

## హైదరాబాద్ మెట్రోలో కొత్త చిక్కు.. 2 గంటలు దాటితే ఫైన్!

**మెట్రో స్టేషన్‌లో 120 నిమిషాల సమయ నిబంధన**
**సమయం దాటితే ప్రయాణికులపై అదనపు ఛార్జీల భారం**
**నిబంధనపై అవగాహన లేక ఇబ్బంది పడుతున్న జనం**
**రైళ్ల ఆలస్యమే సమస్యకు కారణమంటున్న ప్రయాణికులు**
**సమయ పరిమితిని పెంచాలని అధికారులకు విజ్ఞప్తి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులు కొత్త చిక్కును ఎదుర్కొంటున్నారు. తమ ప్రమేయం లేకుండానే అదనపు ఛార్జీల రూపంలో జరిమానాలు కట్టాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. మెట్రో స్టేషన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి బయటకు వెళ్లే వరకు ప్రయాణికులకు 120 నిమిషాల (రెండు గంటలు) సమయ పరిమితి ఉండగా, ఈ నిబంధనపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. వివరాల్లోకి వెళితే... మెట్రో ప్రయాణికులు టికెట్ కొన్న 30 నిమిషాల్లోపు స్టేషన్‌లోకి ప్రవేశించి, ప్రయాణం ముగించుకుని 120 నిమిషాల్లోపు బయటకు రావాల్సి ఉంటుంది. ఈ సమయం దాటితే అదనపు ఛార్జీ విధిస్తారు. ఇటీవల ఓ వ్యక్తి రాయదుర్గంలో మెట్రో ఎక్కి, పరేడ్‌గ్రౌండ్‌లో దిగి, అక్కడి నుంచి జేబీఎస్‌కు నడిచి వెళ్లి మరో రైలు ఎక్కి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో దిగారు. అతని ప్రయాణ సమయం గంటన్నర మాత్రమే అయినా, వ్యవస్థలో మొత్తం గడిపిన సమయం రెండు గంటలు దాటడంతో అతనికి రూ.15 అదనపు ఛార్జీ పడింది. ముఖ్యంగా కారిడార్-2 (జేబీఎస్-ఎంజీబీఎస్) మార్గంలో రైళ్ల ఫ్రీక్వెన్సీ చాలా తక్కువగా, ప్రతి 12 నిమిషాలకు ఒకటి చొప్పున నడుస్తుండటంతో సమస్య తీవ్రంగా ఉంది. ఒక రైలు మిస్ అయితే మరో రైలు కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లలో రైలు మారడానికి పట్టే సమయం కూడా దీనికి తోడవుతోంది. రైళ్ల ఆలస్యానికి తాము బాధ్యులం కానప్పుడు ఆ భారాన్ని తమపై మోపడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు మెట్రో స్టేషన్లలో ఫుడ్ కోర్టులు, షాపింగ్ దుకాణాలు ఏర్పాటు చేసి, మళ్లీ సమయ పరిమితి విధించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. షాపింగ్ లేదా భోజనం చేస్తే రెండు గంటల సమయం సులభంగా దాటిపోతుందని, కాబట్టి అధికారులు ఈ నిబంధనపై పునరాలోచించి సమయ పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఐబొమ్మ రవిని వారం రోజుల్లో బెయిల్‌పై తీసుకొస్తా

**వైజాగ్ న్యాయవాది సలీం**
**ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్టయిన ఇమంది రవి**
**కేసు వాదించేందుకు రంగంలోకి దిగిన వైజాగ్ సీనియర్ న్యాయవాది**
**సికింద్రాబాద్‌లో సలీంతో భేటీ అయిన జాతీయ మానవ హక్కుల కమిటీ**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐబొమ్మ పైరసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయిన ఇమంది రవికి వారం రోజుల్లో బెయిల్ ఇప్పిస్తానని ఆయన తరఫు న్యాయవాది సలీం ధీమా వ్యక్తం చేశారు. ఈ కేసులో వాదించేందుకు వైజాగ్‌కు చెందిన సీనియర్ హైకోర్టు న్యాయవాది సలీం హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా శనివారం సికింద్రాబాద్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ ఆఫ్ ఇండియా బృందం ఆయనను ప్రత్యేకంగా కలిసింది. కమిటీ జాతీయ అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, జాతీయ కోశాధికారి తులసి, లీగల్ సలహాదారురాలు లక్ష్మిసౌజన్య, ఇతర సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం కటకం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. కేవలం వారం రోజుల్లోనే ఐబొమ్మ రవిని బెయిల్‌పై బయటకు తీసుకొస్తానని న్యాయవాది సలీం హామీ ఇచ్చారని తెలిపారు. రవి, తాను ఇద్దరూ వైజాగ్‌కు చెందినవారేనని, అందుకే అతడిని బయటకు తీసుకురావడానికి ఎలాంటి ఇబ్బందులనైనా ఎదుర్కొంటానని సలీం చెప్పినట్లు ఆయన వివరించారు.

## మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం







వరంగల్/గీసుగొండ, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)

మహిళల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం గీసుగొండ మండలం కొనయామకుల రైతు వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ %-% "తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నాం. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతోపాటు రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, చెప్పిన ప్రతి వాగ్దానాన్ని అంచెలంచెలుగా నెరవేరుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మొదటగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. పరకాల మహిళా డైరీ మహిళల భవిష్యత్తు నిర్మాణానికి పునాదిగా నిలవాలని, మహిళా శక్తి ఉప్పెనలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అనంతరం కలెక్టర్‌తో కలిసి ఊకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి





**వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఆదివారం తెలంగాణ పశుసంవర్ధక, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, భద్రకాళి శేషు, వేదపండితులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతి దర్శనం అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మహదాశీర్వచనం అందజేసి శేషవస్త్రాలు, ప్రసాదాలు సమర్పించారు. అనంతరం భద్రకాళీ ఆలయ చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి సతీసమేతంగా చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు వారికీ ఘన స్వాగతం పలికారు. కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్, మట్వాడ సీఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**మహబూబాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

తొర్రూరు–హరిపురాల ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లపు ఐలోని కుమార్తె వివాహ మహోత్సవం గురువారం తొర్రూరు పాల కేంద్రం శ్రీనివాస గార్డెన్ హాల్‌లో జరిగింది. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను స్వయంగా ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు విశేషంగా పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మహిళను రక్షించిన రైల్వే సిబ్బంది



**కాజీపేట, నవంబర్ 23 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఉదయం ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను రైల్వే సిబ్బంది అప్రమత్తంగా స్పందించి కాపాడారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ముసిపట్ల పుష్పలత (భర్త: లేట్ నారాయణ రెడ్డి) ఉదయం 9 గంటల సమయంలో రైల్వే క్రూ క్యాబిన్ ప్రాంతంలో ఆత్మహత్యకు యత్నించగా, అక్కడి సిబ్బంది వెంటనే ఆమెను రక్షించారు. కుటుంబ వివాదాల కారణంగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వచ్చిన ఆమెను రైల్వే సిబ్బంది కుమార్తె స్వరూప (9948289780), అల్లుడు రాజీ రెడ్డి (8019828520)కు అప్పగించారు. మహిళను కుటుంబ సభ్యుల సంరక్షణలో సురక్షితంగా పంపించినట్లు కాజీపేట ఎస్ఐఆర్‌పీ అధికారులు తెలిపారు.

## ఎస్‌టిఎస్‌ఏ ఓయూ అధ్యక్షుడిగా రేపల్లె క్రాంతి నియామకం

**హైదరాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**



సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టిఎస్‌ఏ) ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడిగా రేపల్లె క్రాంతి కుమార్‌ను నియమించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. తాళ్ల అజయ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "భౌగోళిక తెలంగాణ సాధించిన ఉద్యమకారులు ఇప్పుడు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమగ్ర వాటా కోసం కృషి చేయాలి. గత రెండేళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీని కేంద్రంగా చేసుకొని సామాజిక తెలంగాణ భావజాలాన్ని విద్యార్థుల్లో, సమాజంలో విస్తరిస్తున్నాం. సకల జనులు, సబ్బండ వర్గాలు కలిసి సామాజిక తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. విద్యార్థి నాయకులు సందీప్, మనోజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కొత్త ఎస్పీగా డాక్టర్ శబరీష్ బాధ్యతల స్వీకరణ



**మహబూబాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా కొత్త పోలీసు సూపరింటెండెంట్‌గా డాక్టర్ శబరీష్ ఆదివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్పీగా పనిచేసిన సుధీర్ రాంనాద్ కేకన్ నుంచి చార్జ్ అందుకున్నారు. చార్జ్ హ్యాండోవర్ కార్యక్రమంలో ఇద్దరు అధికారులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేకన్ తన పదవీకాలంలో చైల్డ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియమాల అమలు, డ్రగ్స్ నియంత్రణలో చేపట్టిన చర్యలను శబరీష్‌కు వివరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ – "జిల్లాలో శాంతిభద్రతలు మరింత బలోపేతం చేస్తాం. సైబర్ నేరాలు, మహిళల భద్రత, యువతలో చట్ట అవగాహనపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ప్రజా పోలీసింగ్‌ను మరింత మెరుగుపరుస్తాం" అని హామీ ఇచ్చారు. కొత్త ఎస్పీ నేతృత్వంలో పోలీసింగ్ మరింత చురుకుగా సాగుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్త ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**




జిల్లా కొత్త పోలీసు సూపరింటెండెంట్‌గా సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ (ఐపీఎస్) ఆదివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సాదాసీదాగా జరిగిన చార్జ్ హ్యాండోవర్ కార్యక్రమం అనంతరం ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సంకీర్త్ గౌడ్ మాట్లాడుతూ – "జిల్లాలో నేర నియంత్రణ, మహిళల భద్రత, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విజిలెన్స్ పెంపు, యువతలో చట్ట అవగాహనపై ప్రత్యేక దృష్టి సారిస్తాం" అని తెలిపారు. కొత్త ఎస్పీ నేతృత్వంలో పోలీసింగ్ మరింత చురుకుగా సాగుతుందని ప్రజలు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మంచు మోహన్ బాబు సినీ ప్రయాణానికి 50 ఏళ్లు

### ఘనంగా వసంతోత్సవ వేడుకలు

**హైదరాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**



డైలాగ్ కింగ్ మంచు మోహన్ బాబు సినీ రంగ ప్రవేశానికి 50 ఏళ్లు పూర్తి కావడం పురస్కరించుకుని హైదరాబాద్ పార్క్ హయత్‌లో వసంతోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మోహన్ బాబును ప్రత్యేకంగా సన్మానించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సూపర్ స్టార్ రజినీకాంత్ సహా పలువురు సినీ ప్రముఖులు, నటీనటులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ బాబు నటనా ప్రస్థానం, తెలుగు సినిమాకు చేసిన సేవలను ప్రముఖులు కొనియాడారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ఒరిగెల శివ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్



**హనుమకొండ, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలో శనివారం అంగరంగ వైభవంగా జరిగిన వివాహ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాక్టర్ మైదం రాజు %-% రూపరాణి దంపతుల కుమార్తె డాక్టర్ దీప షాలిని, సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేష్‌తో శుభవివాహ బంధంలో ఆవిష్కృతులయ్యారు. వివాహోత్సవం అనంతరం హంటర్ రోడ్డులోని హోటల్ డీ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల ఫౌండర్–చైర్మన్ డాక్టర్ ఒరిగెల శివ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వధూవరుల దాంపత్య జీవితం సకల సౌభాగ్యసంపదలతో నిండాలని ఆశీర్వచనాలు అందించారు. బంధువులు, స్నేహితులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.


## వరంగల్ కమిషనరేట్‌లో ఘనంగా సాయిబాబా జయంతి వేడుకలు



**వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా జన్మదినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ పరిపాలన విభాగం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో పోలీసు అధికారులు, సిబ్బంది విశేషంగా పాల్గొన్నారు. అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబా బోధనలు, సమాజ సేవ గురించి అధికారులు మాట్లాడారు. సురేంద్ర, ఆర్ఐ శ్రీనివాస్, సతీష్, ఆర్ఎస్ఐ శ్రవణ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హాఫ్ మారథాన్‌లో రన్నర్లకు టీఎన్జీఓస్ సేవలు



**వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ త్రినగరిలో మొదటిసారిగా నిర్వహించిన "రన్ ఫర్ హెరిటేజ్, హెల్త్ అండ్ హిస్టరీ" ట్రై సిటీ హాఫ్ మారథాన్‌లో జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో రన్నర్లకు పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. హనుమకొండ కలెక్టరేట్ సమీపంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ – ఆరోగ్య–సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రన్నర్లు, సేవలందించిన అధికారులు, పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికల రాజేష్, శ్యాం సుందర్, సలీం, సురేష్, రాజేష్ ఖన్నా, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి చింతా రామనారాయణ ఆశయాలు కొనసాగించాలి : సిపిఐ నేతలు

**హసన్‌పర్తి, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**



ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ సర్పంచ్ చింతా రామనారాయణ (జయగిరి) మరణంపై సిపిఐ నేతలు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, మోతె లింగారెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. అసమానతలు, వివక్షలేని సమాజం కోసం జీవితాంతం పోరాడిన ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. 1980లో సిపిఐలో చేరి, 1987–94 వరకు జయగిరి సర్పంచ్‌గా నిష్కళంక సేవలందించిన ఆయన మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటని నేతలు పేర్కొన్నారు. ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. రాజమౌళి, మెట్టు శ్యాం సుందర్ రెడ్డి, గడ్డం చంద్రమౌళి తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్



**హనుమకొండ, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు వినతిపత్రం అందజేశాయి. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ తదితర సంఘాల నేతలు మాట్లాడుతూ %-% అనుమతి పత్రాల్లో లేని 'ఐఐటీ, నీట్, ఇంటర్నేషనల్, ఇ-టెక్నో, ప్రైమ్' వంటి తోక పేర్లు జతచేసి మోసం చేస్తున్నారని, ప్రతి ఏటా 10-15 శాతం ఫీజులు అన్యాయంగా పెంచుతూ అడ్మిషన్, స్పోర్ట్స్, లైబ్రరీ, డెవలప్‌మెంట్ పేరిట అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. టీచర్లకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించకపోవడం, మౌలిక సదుపాయాల లోపం, అక్రమాలను ప్రశ్నించే వారిపై దాడులు చేయడం వంటి ఆరోపణలు చేశారు. సంఘాలు డిమాండ్ చేసినవి: అక్రమ పాఠశాలలపై తక్షణ దర్యాప్తు, ఫీజు ఆడిట్, అనుమతుల రద్దు, క్రిమినల్ కేసులు, అక్రమ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. డిమాండ్లు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించాయి. మొగిలి వెంకట్ రెడ్డి, గడ్డం నాగార్జున, హకీమ్ నవీద్, భాష బోయిన సంతోష్, బి. నరసింహారావు, మంద శ్రీకాంత్, మాస్ సావిత్రి, స్టాలిన్, రాచకొండ రంజిత్, బొచ్చు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి మాఢ వీధులు, రోప్‌వే, గ్లాస్ బ్రిడ్జ్ పనులపై సమీక్ష



**వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

భద్రకాళి మాఢ వీధుల నిర్మాణం, సుందరీకరణ, రోప్‌వే, గ్లాస్ బ్రిడ్జ్ వే ప్రాజెక్టులపై ఆదివారం కుడా కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమావేశానికి నేతృత్వం వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఆర్డీఓ రాథోడ్ రమేష్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల పురోగతి, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి వివరాలు అందించారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఛైర్మన్, ఎమ్మెల్యే సూచించారు. భద్రకాళి చెరువు పరిసరాల అభివృద్ధి వరంగల్ పర్యాటక రంగానికి కీలకమని అధికారులు పేర్కొన్నారు.

## ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు

పర్మిట్, లైసెన్స్ రద్దు



**హైదరాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాల నివారణకు తెలంగాణ రవాణా శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ముఖ్యంగా ఓవర్‌లోడ్ వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. "మొదటిసారి ఓవర్‌లోడ్‌గా పట్టుబడితే వాహనం సీజ్. రెండోసారి పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా బృందాలు, 3 రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు. గత 10 రోజుల్లో 4,748 కేసులు నమోదు, 3,420 వాహనాలు సీజ్ చేశారు. మైనింగ్ శాఖతో సమన్వయంతో లోడింగ్ పాయింట్ల వద్దే ఓవర్‌లోడ్‌ను అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

## పాలమూరు ముఠా భారీ మోసం

3 కోట్లు దోచిన 7 మంది అరెస్ట్

**హైదరాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**



మహబూబ్‌నగర్ జిల్లాలో ఆన్‌లైన్ లోన్ల పేరుతో ఏడాదిలో ?3 కోట్లకు పైగా మోసం చేసిన ఏడుగురు యువకుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కోల్‌కతాలో సైబర్ నేరాల శిక్షణ పొందిన ఈ ముఠా స్వగ్రామం తువ్వగడ్డ తండాలో నకిలీ కాల్ సెంటర్లు నడిపారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయ ప్రకటనలు ఇచ్చి ఆధార్, పాన్ వివరాలు సేకరించి, ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, ఇన్సూరెన్స్ పేరుతో డబ్బులు వసూలు చేసి బాధితుల నంబర్లు బ్లాక్ చేసేవారు. ఒక బాధితుడి ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభమై నిందితులను పట్టుకున్నారు. ?1.50 లక్షల నగదు, ఆటో, బైక్, ల్యాప్‌టాప్, మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు పంపారు.

## ఆదర్శ ఉపాధ్యాయులే విద్యకు వెన్నెముక : ఎంఈఓ శ్రీనివాసరెడ్డి

**హసన్‌పర్తి, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

ఎల్లాపూర్ జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు సూదిరెడ్డి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా అభినందన సభ జరిగింది. మండల ఎంఈఓ ఏ. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ - "విద్యార్థిని తీర్చిదిద్దే శక్తి గురువుల్లోనే ఉంది. నిజాయితీ, అంకితభావంతో పనిచేసిన నాగేశ్వరరావు సేవలు అప్రతిమం" అని కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు పుల్ల సంపత్ "36 ఏళ్లు కలుషితాలకు దూరంగా సేవ చేసిన అరుదైన గురువు. అనాథలకు సహాయం, పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర" అని పేర్కొన్నారు. పీఆర్టీయూ నేతలు, గ్రామస్థులు సన్మానించారు. ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం నాగేశ్వరరావు-రమాదేవి దంపతులను ఘనంగా సత్కరించారు.




## చిరంజీవి అందించిన ఖరీదైన గిఫ్ట్ తో ఆనందమైన అనిల్ రావిపూడి బర్త్‌డే



మెగాస్టార్ చిరంజీవి తన తదుపరి చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు' దర్శకుడు అనిల్ రావిపూడికు ప్రత్యేక బహుమతిగా ఖరీదైన వాచ్‌ను అందించారు. ఆదివారం సెట్‌లో కేక్ కట్ చేసి, చిత్ర యూనిట్ అనిల్ రావిపూడి పుట్టినరోజు వేడుకలను జరిపింది. చిరంజీవి సరసన నయనతార మూడోసారి నటిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ కీలక అతిథి పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్ చిత్రీకరణ జరుగుతోంది. వెంకట్ మాస్టర్ నేతృత్వంలో యాక్షన్ సన్నివేశాలు స్టైలిష్‌గా, కొత్త పద్ధతిలో రూపొందుతున్నాయి. సినిమాను 2026 సంక్రాంతి సందర్భంగా థియేటర్లలో విడుదల చేసేందుకు షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సన్నాహాలు చేస్తున్నాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ మూవీపై అభిమానుల అంచనాలు భారీగా ఉన్నాయి.

## నాగచైతన్యా... 'వృషకర్మ'లో నీ లుక్ సూపర్ సాలిడ్‌గా ఉంది: మహేశ్ బాబు

అక్కినేని హీరో నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త సినిమా ఫస్ట్ లుక్‌ను సూపర్ స్టార్ మహేశ్ బాబు విడుదల చేశారు. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతూ నటిస్తున్న ఈ చిత్రానికి 'వృషకర్మ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన మహేశ్ బాబు నాగచైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "నాగచైతన్యా... నీ 'వృషకర్మ' లుక్ సూపర్ సాలిడ్‌గా ఉంది, ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. 'వృషకర్మ' ఫస్ట్ లుక్‌లో నాగచైతన్య ఓ కోట ముందు చేతిలో ఆయుధంతో చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆయన లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇప్పటివరకు లవ్, యాక్షన్ కథలతో అలరించిన చైతూ, ఈ సినిమాతో పూర్తిగా కొత్త జానర్ అయిన మైథలాజికల్ థ్రిల్లర్‌ను ప్రయత్నిస్తున్నారు. ఇందులో ఆయన ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె ఆర్కియాలజిస్ట్ 'దక్ష' పాత్ర పోషిస్తున్నారు.




## నోటీసు లేకుండా కరెంట్ కట్ చేయరాదు

ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003



**హైదరాబాద్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

విద్యుత్ బిల్లు ఆలస్యంగా చెల్లించినా నోటీసు ఇవ్వకుండా కరెంట్ కట్ చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని జై భీమ్ సంస్థల ఛైర్మన్ డాక్టర్ బరిగెల శివ స్పష్టం చేశారు. ఎలక్ట్రిసిటీ యాక్ట్-2003 సెక్షన్ 56(1) ప్రకారం బిల్లు చెల్లించని వినియోగదారుడికి కనీసం 15 రోజుల ముందు రాతపూర్వక నోటీసు ఇవ్వాల్సిందేనని, ఆ తర్వాతే డిస్‌కనెక్షన్ చేయవచ్చని ఆయన గుర్తు చేశారు. బిల్లులోనే డిస్‌కనెక్షన్ తేదీ ముద్రించడం లేకపోతే నోటీసు లేకుండా కట్ చేయడం చట్టబాహ్యమని హెచ్చరించారు. ఇలాంటి సందర్భాల్లో వినియోగదారులు కన్స్యూమర్ ఫోరమ్, ఒంబుడ్స్‌మన్, టీఎస్ఈఆర్‌సీని ఆశ్రయించవచ్చని సూచించారు. గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాల బిల్లులను పూర్తిగా రద్దు చేయాలని, పాత మీటర్ల స్థానంలో కొత్త మీటర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పెద్ద పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలు బిల్లులు చెల్లించకపోతే వాటిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటి విద్యుత్ సరఫరా నిలిపివేసి సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేటి ప్రజావాణి రద్దు..

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్, నవంబర్ 23 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం (24 నవంబర్ 2025) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలనాపరమైన కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రకటించారు. ప్రజలు ఈ విషయం గమనించి కలెక్టరేట్‌కు రావద్దని కోరారు.